# రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరమశివుని కోరుకున్న

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ

- నెల్లూరు మూలపేటలోని మూలస్థానేశ్వర స్వామి వారిని తన కుమార్తె షరణితో కలిసి దర్శించుకున్న మంత్రి
- ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రికి స్వాగతం పలికిన ఆలయ ఈవో, అర్చకులు
- తన కుమార్తె షరణితో కలిసి ఆకాశదీపం వెలిగించిన మంత్రి నారాయణ
- కార్తీక మాసంలో తొలి ఆకాశదీపం వెలిగించడం సంతోషంగా ఉందన్న మంత్రి నారాయణ





నెల్లూరు ఎల్లో సింగం

నెల్లూరు మూలపేట మూలస్థానేశ్వర ఆలయంలో వైభవంగా కార్తీకమాస పూజోత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారు తన కుమార్తె షరనీతో కలిసి ఆకాశ దీపోత్సవంలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ఈవో, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆకాశ దీపం వెలిగించి, శివయ్య సన్నిధిలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ మూలాపేట శివాలయంలో ఆకాశదీపం వెలిగించటం నా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 11 వ శతాబ్దంలో ముక్కంటి  రెడ్డి రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారని, చోళ రాజుల కాలంలో రాతికట్టడాలు కట్టారని తెలిపారు. నెల్లిచెట్టు కింద స్వామి వారువెలియటంతో నెల్లూరు అనే పేరు వచ్చిందన్నారు. కార్తీకమాసం పొడవునా మహిళలు ఉప వాసం ఉండి భక్తి శ్రద్దలతో దీపాలు వెలిగిస్తారని తెలిపారు. కార్తీకమాసం మొదటి రోజు వెలిగించే కార్తీక దీపం ఎంతో పవిత్రమైందన్నారు. సమాజంలోని అజ్ఞానపు చీకట్లు తొలగిస్తుందనే నమ్మకం ఉందని చెప్పారు. పితృదేవతలకు ఆకాశదీపం మార్గం చూపిస్తుందన్నది భక్తుల విశ్వాసంగా భావిస్తారు.సమాజంలోని అజ్ఞానపు చీకట్లు తొలగిస్తుందనే నమ్మకం ఉందని చెప్పారు. పితృదేవతలకు ఆకాశదీపం మార్గం చూపిస్తుందన్నది భక్తుల విశ్వాసంగా భావిస్తారు. కేదారేశ్వర వ్రతాలు ఎక్కువగా ఈ మాసంలో జరుపుకుంటుంటారని, కార్తీక శోభతో ప్రజల జీవితాలు మరింత కాంతివంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రం సీఎం చంద్రబాబు నాయుడి గారి సారధ్యంలో అభివృద్ధి చెందాలని పరమశివుడిని ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి మాట్లాడుతూ మా నాన్న గారితో, టీడీపీ కుటుంబంతో ఆకాశ దీపోత్సవంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. మూలాపేట శివాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహిస్తే కోర్కెలు తీరుతాయన్నది భక్తుల ప్రఘాఢ విశ్వాసం అని తెలిపారు. మూలస్థానేశ్వర స్వామి ఆశీస్సులతో అందరికీ ఉండాలని  కోరుకొంటు న్నానన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరించిన రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందన్నారు.  ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ ,జనసేన ,బీజేపీ నేతలు పాల్గొన్నారు .

# దారకానిపాడులో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు

## కుటుంబానికి భరోసా ఇచ్చిన రాష్ట్ర మంత్రినారాయణ

- మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- హత్యకు గురైన కార్యకర్త కుటుంబానికి చెక్కులు అందజేసిన మంత్రి నారాయణ

అక్టోబర్ 2 న గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య చాలా దారుణమైనదని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ అన్నారు. బుధవారం నెల్లూరులోని రోడ్లు భవనాలు అతిథి గృహములో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసే కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు భార్య సుజాతకు ఐదు లక్షల రూపాయల చెక్కును, కుమార్తెలు లహన్వి శ్రీ, తన్వి శ్రీలకు 5 లక్షల రూపాయలు వంతున, తిరుమలశెట్టి భార్గవ నాయుడుకి మూడు లక్షలు, తిరుమలశెట్టి పవన్ కుమార్ కు 5 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విషయం తెలిసిన వెంటనే లక్ష్మీ నాయుడు హత్య ఉదంతంపై తక్షణమే స్పందించి హోం శాఖ మంత్రి అనిత, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, శాసనసభ్యులు శ్రీనివాసరావులతో కమిటీ వేయడం జరిగిందన్నారు. కమిటీ తుది నివేదిక ప్రకారం లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునే చర్యలలో నిన్న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా నగదుతో పాటు వారి కుటుంబ సభ్యులకు రెండు ఎకరాలు వంతున మొత్తం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అంతేకాక పిల్లల చదువులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు. హత్యాకాండలో వెన్నుపూసకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న తిరుమల శెట్టి పవన్ కుమార్ కు ఐదు లక్షల రూపాయలు, నాలుగు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గాయలతో బాధపడుతున్న తిరుమలశెట్టి భార్గవ నాయుడుకు మూడు లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. హత్య కేసుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి వీలైనంత త్వరగా నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాస్తవానికి లక్ష్మీ నాయుడు, హరిశ్చంద్రప్రసాదులు స్నేహితులని కొన్ని లావాదేవీలలో వచ్చిన తేడాల వల్ల హత్య చేయడం జరిగిందని తెలిసిందన్నారు. పిల్లలకు చెల్లించిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ రెండో తారీఖున జరిగిన హత్యా ఘటన ఒక విషాద గాదాని, ఇద్దరు స్నేహితులు మధ్య వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో హత్య జరిగిందన్నారు. జరిగిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునే విధంగా కమిటీ వేయడం జరిగిందని కమిటీ నివేదిక మేరకు నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

బాధితురాలు సుజాత మాట్లాడుతూ ఇది కేవలం వ్యక్తిగత కక్షలతో జరిగిందని రాజకీయ అంశాలు ఏమీ లేవని ఆమె తెలిపారు. హత్య జరిగిన తదుపరి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు..





ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ తదితరులు,ఆర్డీవో అనూషా ,టీడీపి ముఖ్యనేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చూసే టీడీపీలో చేరాం

## వైసీపీకి చెందిన 100 కుటుంబాలు చేరిక

### సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలల్లోనే అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థా యిలో మంజూరు చేయడంతో మేమంతా ఆనందం వ్యక్తం చేస్తున్నామని పార్వతీపు రం మండలం కృష్ణపల్లి పంచాయతీ బండి దొర వలస గ్రామ ప్రజలు అన్నారు. మంగళ వారం బండి దొర వలస గ్రామానికి చెందిన 100 కుటుంబాలు, రెడ్డి శ్రీనివాసరావు, తురుపాడ గణేష్, బలగ శంకర్రావు ఆధ్వ ర్యంలో వైసీపీ నుంచి టీడీపీ లోకి ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో చేరారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడు తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామానికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎప్పుడూ గుర్తి స్తుందని, మీ అందరికీ సముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి అభివృద్ధి గతంలో మేము ఎప్పుడు చూడలేదని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేస్తున్న అభివృద్ధి పనులు ఎంతో సంతోషదాయకమని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ లో మేమంతా చేరామని అన్నారు. ఆయన బాటలో నడుచుకొని మేమంతా మా గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బోను చంద్రమౌళి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వక కలిసిన

## టిడిపి రాష్ట్ర సాంకేతిక నిపుణులు బండి రాజా



**చిత్తూరు (ఎల్లో సింగం )** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు బండి రాజా మర్యాదపూర్వకంగా కలిశారు ప్రజా సంక్షేమం కోరి ఎన్డీఏ సర్కార్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని ప్రజలకు చేరువ చేస్తూ ప్రజాప్రతినిధిగా ప్రజా సేవకు అంకితమై.ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషి.., ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన సేవా భావాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేస్తున్న టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు బండి రాజా ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు. మరీ ముఖ్యంగా ప్రజల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంస్కరణలు,తాజా అంశాలను సుదీర్ఘంగా చర్చించుకున్నారు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు బండి రాజా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి" "ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం" (Public-Private Partnership) లేదా "కొనుగోలు శక్తి సమానత్వం" (Purchasing Power Parity) విధానాన్ని, సాంకేతిక రంగంలో నవ్యాంధ్రాను అగ్రస్థానంలో నిలిపేందుకు తీసుకొచ్చిన ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే తదితర అంశాల పై వారు సమీక్షించుకున్నారు. గొప్ప సంకల్పంతో పనిచేస్తున్న గౌరవనీయులు ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూట ీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధిని, వారి ఆశయాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని బండి రాజా సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

# హామీని నిలబెట్టుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

## కూనంనేని చొరవతో తీరిన పాతకొత్తగూడెం దళిత కుటుంబాల సొంతింటికల





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం** కొత్తగూడెం : ప్రతీయేటా వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన తమ ఇండ్లను వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే పాతకొత్తగూడెం దళితవాడ కుటుంబాల కష్టాలకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెరదించారు, దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కుటుంబాలకు తలదాచుకునేందుకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానన్న హామీని ఆయన నిలబెట్టుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిరుపేద దళిత కుటుంబాల సొంతిటి కల నెరవేర్చారు. పట్టణంలోని పాతకొత్తగూడెం పరిధిలోని దళితవాడ కుటుంబాలకు మంజూరు చేయించిన 26 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు వచ్చిన కూనంనేనినిదళితకుటుంబాలతోపా టు పాతకొత్తగూడెం ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పెద్దకుంటుంబాలకు గృహవసతి కల్పించడం బాధ్యతగా స్వీకరించానని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో అవస్థలుపడుతూ, వర్షాలు వస్తే పునరావాస కేంద్రాలకు తెరలివెళ్లే దళిత కుటుంబాల పరిస్థితి దయనీయమని, దీన్ని గతపాలకులుగుర్తించకపోవడంబాధ ాకరణమన్నారు. ప్రతి పేద కుటుంబం తలదాచుకునే సొంత ఇల్లు పొందే వరకు కృషిని కొనసాగిస్తానని, సొంతిల్లు నిర్మించి పేదలకు సామాజిక గౌరవాన్ని, విశ్వాసాన్ని నింపే దిశగా నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. దళితకుటుంబాలకు గృహావసతి కల్పాంచడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత అధికారులదేనని, సంబంధిత బిల్లులు త్వరితగతిన జమచేయించాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కోడి మల్లేష్, రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, భవాని, అధికారులు రవికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి నిబద్ధతతో కృషి..

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** రాష్ట్రంలో గ్రంథాలయాలు తో పాటు జిల్లా లోని అన్ని శాఖా గ్రంథాలయాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిబద్ధతతో కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు అన్నా రు. బుధవారం బొబ్బిలి నియోజకవర్గ పరి ధిలో గల రామభద్రపురం గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాల యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరం తరం కృషి చేస్తుందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గ్రంథాలయాల అభివృ ద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. జీరో అకౌంట్ ద్వారా సిబ్బందికి జీతాలు చెల్లించడం, కొత్త సిబ్బంది నియామకాలు, భవనాల మరమ్మత్తులు, నూతన భవనాల నిర్మాణం వంటి సమస్యలకు పరిష్కారం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామ ని రాష్ట్ర గంధాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు చెప్పారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# కొత్తగూడెంలో దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.

**ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ – కొత్తగూడెం లో**

మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి” %-% మంత్రి తుమ్మల**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళు ,, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.

**పీహెచ్డీ కోర్సులు వచ్చే ఏడాది నుంచే**

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ ( యు జి ) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్ .డి. కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.“ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు” అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

**సి ఎస్ ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ ఎం డి సి , సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు.వారి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు.వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని” అధికారులను ఆదేశించారు.

**300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం**

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా%-%ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు.“ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది” అని మంత్రి అభిప్రాయపడ్డారు.

**తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు.“భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమృత్ పథకంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం.**

**-కొత్తగూడెంలో ఎమ్మెల్యే కూనంనేని విస్తృత పర్యటన..అమృత్ పథకం నిర్మాణాలను పరిశీలన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : అమృత్ 2.0 పథకంతో కొత్తగూడెం పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం లభించబోతోందని, పథకం నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామవరం, సన్యాసి బస్తి, రైటర్ బస్తి, రేగళ్ల పైపులైన్, నాగయ్య గడ్డలో నిర్మిస్తున్న భారీ నీటినిల్వ ట్యాంక్ ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాలను పర్యవేక్షించారు. పైప్ లైన్ల ఏర్పాటుతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ పట్టణ త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం అమృత్ పథకంలో రూ.124 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో సూర్యోదయ స్కూల్ రోడ్డులో, రామవరం నాగయ్యగడ్డ ఏరియాలో, పాతకొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లవద్ద భారీ నీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతోందని, మోటార్లు, అదేవిధంగా ట్యాంకుల అనుసంధానంగా 160 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. పట్టణం ప్రధాన రహదారులు, బస్తీల్లో పైపులైన్ల నిర్మాణంతో ధ్వంసమైన రోడ్లను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పునర్నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిస్కారం చూపేందుకు తగిన ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. అనంతరం పాతరామచంద్ర కళాశాలల సమీపంలో అంబెద్కర్ భవన్ నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, అధికారులు శ్రీనివాస్, రవికుమార్, నాగేంద్ర, రాంప్రసాద్, శ్రీకాంత్, ఉదయ్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, మర్రి గోపికృష్ణ, బరిగెల భూపేష్,పాటి మోహన్, ఎర్రబెల్లి శంకర్, ఖయ్యూం,జహీర్, పెయ్యల రంగారావు, షాహిన్, మద్దెల విజయలక్ష్మి,వెంకన్న రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# గుండాల కోన ఏరు వద్ద సబ్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**- భారీ వర్షాల దృష్ట్యా వాగులు, వంకల వైపు వెళ్లొద్దు: ప్రజలకు భావన హెచ్చరిక**

**-ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**



చిట్వేల్, అక్టోబర్ 22 (ఎల్లో సింగం ప్రతినిధి)

అన్నమయ్య జిల్లాలో కురుస్తున్న విస్తారమైన వర్షాల నేపథ్యంలో, రైల్వేకోడూరు నియోజకవర్గం పరిధిలో ముంపు ప్రమాదాలను అంచనా వేసేందుకు సబ్ కలెక్టర్ భావన బుధవారం ఓబులవారిపల్లి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ముఖ్యంగా బాలిరెడ్డిపల్లి మీదుగా ప్రవహిస్తున్న గుండాల కోన ఏరు ప్రవాహాన్ని, పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు.సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీమతి యామిని రెడ్డి కూడా ఉన్నారు.

**-ప్రమాదాల పట్ల అప్రమత్తత**

ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా పడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లోని వాగులు, వంకల్లో నీటి శాతం పెరుగుతోందని తెలిపారు. “ఇలాగే వర్షాలు కొనసాగితే వాగులు పొంగి పొర్లుతాయి. వై.కోట, బాలిరెడ్డిపల్లి గ్రామస్తులు ఈ వైపు నుండి వెళ్లకూడదు. ప్రమాదాలు పొంచి ఉన్నాయి” అని హెచ్చరించారు.

**-వాహనదారులకు ప్రత్యేక సూచన**

ముఖ్యంగా వాహనదారులు ఈ దారి గుండా వెళ్లకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గుండాల కోన గుండా నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.

**-అనవసర ప్రయాణాలు వద్దు**

ప్రజలు కూడా అనవసరంగా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని కోరారు. పలు ప్రాంతాలలో భారీ వర్షాల ప్రభావం వలన రాకపోకలకు అంతరాయం కలుగుతూ ఉందని, ఈ అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరావు, సెక్రటరీ సురేష్ ఆర్ఐ ఎం మల్లికార్జున రెడ్డి, వీఆర్ఓ రాజశేఖర్ రెడ్డి , స్థానికులు జీవీ రెడ్డి తో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ సందడే సందడి

**-ఇండోనేషియా జలకన్యలు విన్యాసాలు**

**-కొత్తగూడెం ప్రజలకు వినోదం**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం లక్ష్మీ దేవిపల్లిలో ప్రారంభమైన స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ సందడి వాతావరణాన్ని సృష్టిస్తోంది. అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ ప్రతిరోజూ ప్రజల రాకపోకలతో కిక్కిరిసిపోతోంది.

**70కి పైగా స్టాళ్లు %-% సూది నుంచి అత్యాధునిక వస్తువుల వరకు**

ప్రధాన నగరాల నుంచి తెచ్చిన వివిధ రకాల వస్తువులు ఈ ప్రదర్శనలో కొలువుదీరాయి. సూది నుంచి అత్యాధునిక గ్యాడ్జెట్ల వరకు దాదాపు 70కిపైగా స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. గృహోపకరణాలు, ఫ్యాషన్ దుస్తులు, హ్యాండ్‌క్రాఫ్ట్ ఐటమ్స్, ఫుడ్ స్టాళ్లు, పిల్లల ఆట వస్తువులు ఇలా అన్ని వయస్సుల వారినీ ఆకట్టుకునేలా ఎగ్జిబిషన్ సిద్ధమైంది.

**రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 10 వరకు సందడి**

ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ తెరుచుకుంటుంది. ఇది 60 రోజులపాటు కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. నిత్యం పనులతో బిజీగా గడిపే వారికి ఇది కొంత విశ్రాంతి, వినోదం అందిస్తోంది.

**ప్రత్యేక ఆకర్షణ ఇండోనేషియా జలకన్యలు కాశ్మీర్ సెట్టింగ్స్**

ఎగ్జిబిషన్‌లో కాశ్మీర్ స్టైల్ డెకరేషన్లు, లైటింగ్స్‌తో పాటు ఇండోనేషియా దేశం నుంచి వచ్చిన జలకన్యల ప్రదర్శనలు సందర్శకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. పిల్లలు, యువతీ యువకులు, కుటుంబాలతో వచ్చిన వారందరికీ ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**పిల్లలకిదే స్వర్గం %-% జాయింట్ వీల్, జారుడు బల్లలు సందడి**

పిల్లల కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వీల్, జారుడు బల్లలు, మినీ రైడ్స్ వంటి వినోద కార్యక్రమాలు ఎగ్జిబిషన్‌కు మరింత రంగు పులుముతున్నాయి. కుటుంబ సమేతంగా వచ్చిన సందర్శకులు కొత్త ఉత్పత్తులను చూసి, నచ్చినవి కొనుగోలు చేసి, రుచికరమైన ఆహార పదార్థాలను ఆస్వాదిస్తున్నారు.

**వినోదంతో కూడిన కుటుంబ సమాగమం**

“పిల్లలతో కలిసి సాయంత్రం మొత్తం సరదాగా గడిపి, షాపింగ్ చేస్తూ, చివరగా ఫుడ్ స్టాల్స్ వద్ద భోజనం చేయడం మా కుటుంబానికి మంచి విశ్రాంతి లాంటిది” అని ఒక సందర్శకుడు ఆనందం వ్యక్తం చేశారు.

**కాశ్మీర్ సుందర దృశ్యాలను తలపించే వాతావరణం**

లైటింగ్ డిజైన్‌లు, థీమ్ సెట్టింగ్స్, విదేశీ డిస్ప్లేలతో ఈ ఎగ్జిబిషన్ కొత్తగూడెం ప్రజలకు కాశ్మీర్ అందాలను తలపిస్తోంది. వినోదం, షాపింగ్, ఫుడ్ అనుభూతిని అందించేలా ఈ ట్రేడ్ ఫెయిర్ ముందుకు సాగుతోంది.

## అధిక వర్షాలపట్ల రాజంపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా




నందలూరు,అక్టోబర్ 22,(ఎల్లో సింగం ప్రతినిధి)

రాజంపేట నియోజకవర్గంలో గత 4 రోజులుగా కురుస్తున్న ఎడతెరపని వర్షాలపట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ప్రకటన ద్వారా కోరారు. రాజంపేట నియోజకవర్గం లోని పలు మండలాలలో లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.చెయ్యేరు నది పరివాహక ప్రాంత ప్రజలతోపాటు ఎవరు కూడా సమీప చేయ్యరు నదిలోకి వెళ్ళవద్దని.చెయ్యరు నది పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వంటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.నదులు వాగులు చెరువులు, కల్వర్టులు బ్రిడ్జిలు దగ్గరకు వెళ్ళవద్దని.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని. కరెంటు స్తంభాలు వైర్లను ముట్టుకోవద్దని.చిన్నపిల్లలను ఇంట్లోనే ఉంచాలని బయటికి రాని కూడదని తెలిపారు.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

విజయనగరం పట్టణంలో గల మెసానిక్ టెంపుల్ (ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన) లో ఈరోజు »»MEPMA - NIPUNAµ’ ఆధ్వర్యంలో నిర్వహించిన “జాబ్ మేళా” కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .

## రీ సర్వే చేస్తున్న సిబ్బందిని రైతులు సహకరించాలి

### వంగరతాసిల్దార్



రాజాం ఎల్లో సింగం

వంగర మండలంకొప్పర రెవిన్యూ గ్రామములో జరుగుతున్న 3 వ దశ “రీ - సర్వే” లో భాగముగా బుధవారం జరుగుతున్న గ్రౌండ్ ట్రూత్నింగ్ ప్రక్రియను తహశీల్దార్, క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొప్పర గ్రామ ప్రజలు ఈ రీ- సర్వే కార్యక్రమంలో భాగాముగా తమ యొక్క రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని. రెవిన్యూ మరియు సర్వే సిబ్బంది మీయొక్క వ్యవసాయ భూములను సందర్శించినప్పుడు వారికి రైతులు పూర్తి స్థాయిలో సహకరించి ఈ రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా రీ సర్వే ను విజయవంతం చేయాలని ఆయనసూచించారు.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలలో (వనం గుడి) నిర్వహించిన చండీహెూమం లో పాల్గొన్న శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ..

## లోద్దగెడ్డ జలపాతం అభివృద్ధి చేయండి



సీతంపేట అక్టోబర్ 22(ఎల్లోసింగం)

సీతంపేట ఏజెన్సీలో ప్రకృతి అందాలు పచ్చని పొలాలు తన ఒంపు సొంపులతో సోయగాలు కళ్లకు కనువిందు చేసేలా దర్శనమిస్తాయి. సీతంపేట అంటే ఠక్కున గుర్తొచ్చేది పర్యాటకం. పర్యాటకులు ప్రేమికులుగా సీతంపేట మారింది. ఎక్కడా లేని విధంగా పర్యాటక అభివృద్ధి చెందింది.సీతంపేట మండలంలో గడిగుజ్జి గ్రామ సమీపంలో లోద్దగెడ్డ వద్ద కురుస్తున్న వర్షాలతో ఉదృతంగా నీరు పెద్ద పెద్ద రాలు మీద నుండిజారి పడి జలపాతాలుగా కనువిందు చేస్తున్నాయి.లోద్దగెడ్డ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందితే సున్నపు గెడ్డ నుంచి సుమారు 8 కీలో మీటర్లు దూరం లో వుంటుంది.సున్నపుగెడ్డ పోల్ల మీదుగా వాహనాలపై వెళ్తుంటే కొండలు మన పక్కనుండే మనకన్నా ముందుగా వెళ్తున్నట్టు అనుభూతి కనిపిస్తుంది. మరోవైపు పచ్చని పొలాలతో కనువిందు చేస్తుంది.. కొండలపై జలపాతాలు పారుతుంటే వాటి సొగసులు కనిపిస్తాయి. గడిగుజ్జి లోద్దగెడ్డని జలపాతం గా అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

# విస్తృతంగా కార్టన్ సెర్చ్ ఆపరేషన్

**-టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో చైతన్యం అవగాహన.**

**-పాల్గొన్న డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.పీ. రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఎస్ హెచ్ ఓ ప్రతాప్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, మేషన్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా కార్టన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులు బృందాలుగా విభజించి పాల్గొన్నారు. పోలీసులు ఇళ్లలో, అద్దె గదుల్లో అనుమానాస్పద వ్యక్తులను విచారించి, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు,వ్యక్తుల ఐడెంటిటీ పత్రాలను పరిశీలించారు.ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడినవి: సరియైన పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోగా, ?25,000 విలువైన అక్రమ మద్యం బాటిల్స్, ?10,000 విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.తనిఖీలు అనంతరం మేషన్ కాలనీలో గ్రామస్తులతో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి అన్నపురెడ్డిపల్లి లక్ష్మీదేవి పల్లి సుజాతనగర్ చంద్రుగొండ సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గుంజన నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి

**-వరద ప్రభావాన్ని వెంటనే తెలియజేయండిబీ సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలి**



చిట్వేల్, అక్టోబరు 22 (ఎల్లో సింగం ప్రతినిధి)

రైల్వేకోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండల పరిధిలోని గుంజన నది పరివాహక ప్రాంత ప్రజలు నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిట్వేల్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.ఇటీవలి భారీ వర్షాల కారణంగా గుంజన నదిలో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని, వరద ప్రభావం కనిపించిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

**-అత్యవసర సమాచారంపై దృష్టి**

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే తమకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు. సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకునేందుకు వీలుగా చిట్వేల్ సచివాలయం, పంచాయతీ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలా సహాయం అందించేందుకు పంచాయతీ తరఫున ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉప సర్పంచ్ తెలిపారు. గుంజన నది ప్రవాహం పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్ట్ శాఖ చెక్ పోస్టులు తక్షణం మూసివేత

## ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్ పోస్టులు మూసివేయాలని ఉత్తర్వులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి చెక్ పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్ తొలగించాలి సిబ్బందిని ఇతర శాఖలకు తిరిగి నియమించాలి చెక్ పోస్టుల వద్ద ఎవరూ ఉండరాదుచెక్ పోస్టుల వద్ద వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలి రికార్డులు, ఫర్నీచర్, పరికరాలు వెంటనే జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయానికి తరలించాలి ఆర్థిక మరియు పరిపాలనా రికార్డులను సమన్వయం చేసి భద్రపరచాలిప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలని ఆదేశాలుచెక్ పోస్టు మూసివేతపై సమగ్ర నివేదిక ఈరోజే సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురంలో డంపింగ్ యార్డ్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పురపాలక కమిషనర్, టీడీపీ నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. పార్వతీపురం పురపాలికంలో గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని డంపింగ్ యార్డ్ సమస్యపై దృష్టి సారించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమస్య శాశ్వత పరిష్కారానికి నాంది పలికిన విషయం తెలిసినదే. ఆ ప్రక్రియలో భాగంగా చెత్తను పర్యావరణ సానుకూల పద్ధతిలో నిర్మూ లించుటకు కావలసిన మిషనరీ యూనిట్ ను ఏర్పాటు చేయించారు. మరో రెండు రో జులలో ప్రారంభం కాబోతున్న పరిస్థితుల ను బోనెల విజయ్ చంద్ర, పురపాలక కమి షనర్, స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలించారు. మిషన రీ కు , చెత్తను తరలించుటకు వాహనాలకు అనుకూలంగా ఉండేటట్లుగా రోడ్డును కూ డా మరమ్మతులు చేయవలసిందిగా డం పింగ్ యార్డ్ క్లీనింగ్ ఏజెన్సీ అయిన తరుణ్ అసోసియేట్స్ కు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు....

# నక్కల కాలనీకి దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆపన్న హస్తం

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే నా ధ్యేయం - డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల**




తిరుపతి(ఎల్లో సింగం)

ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు తిరుచానూరు సమీపంలోని కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి నక్కల కాలనీ లోతట్టు ప్రాంతంలో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచిపోయి ఇళ్లలోకి నీళ్లు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం చూసి చలించిన పి4 పథకం ద్వారా నక్కల కాలనీని దత్తత తీసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల స్పందించి వెంటనే జిల్లా అధికారులకు తెలియజేసి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొగ్రిమేకల దేవరాజులను కాలనీకి పంపించి అక్కడి ప్రజలకు కావాల్సినటువంటి నిత్య, అత్యవసరాలను తీర్చడంతో పాటు అధికారుల తక్షణ సహకారంతో నక్కల కాలనీలో నిలువ ఉన్నటువంటి నీటిని బయటికి వెళ్లేలా జేసిబి యంత్రాలను ఉపయోగించి బయటకు నీటిని తోడి పోసి అక్కడి ప్రజలకు నివాస యోగ్యంగా చేయడమే కాకుండా కాలనీలో నివసిస్తున్న వృద్ధులు, వికలాంగులు, బాలింతలు, గర్భిణీలు, దినసరి పూసలను అమ్ముకునే కూలీలు అందరికీ దాదాపు 300 మందికి హోటల్ నుంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసి సమాజంలో అందరూ సమానంగా జీవించాలని , నేను దత్తత తీసుకున్న కాలనీని అభివృద్ధి పథంలో చూపడమే నా జీవిత సంకల్పం అని, కాలనీ అభివృద్ధికి నాకు అన్ని వేళలా సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకు, జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారి సుశీలా దేవికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మా ఇళ్లలోకి నీరు చేరాయని తెలిసిన వెంటనే మా కాలనీ దత్తత తీసుకున్న దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల స్పందించినటువంటి తీరు మాకు అందిస్తున్న సహాయం ఈ జన్మకి మేము మరువలేమని కాలనీ నాయకులు రాజ్ కుమార్, శీను,శంకర్, గరామణి తదితరులు తెలియ జేశారు. మధ్యాహ్నం ఆహార పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుంచి ధనుంజయ నాయుడు, డాక్టర్ సుధాకర్ నాయుడు, డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతిలో గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుపతిలోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా కోడూరు బాలసుబ్రమణ్య పలు ప్రాంతాల్లో పర్యనటించి ప్రజల సమస్యలని నేరుగా తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు విన్న కోడూరు బాలసుబ్రమణ్యం సంభందిత అధికారులతో మాట్లాడి త్వరితిగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మరో 2 రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో ప్రజలు అందరూ జాగ్రత్త వుండాలని , అత్యవసరం అయితేనే బయటకు రావాలని , వృద్దులు చిన్నపిల్లలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కూటమి నాయకులు , ప్రభుత్వ అధికారులు ఎప్పటికిఅప్పుడు ప్రజలకి అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పెరుమూల్ మధు,నందకుమార్,IS కాజా తదితరులు ఉన్నారు..

# విమానాశ్రయ స్థల సేకరణ ప్రక్రియ పూర్తిచేయండి

**-ఇండస్ట్రియల్ పార్కు, స్టేడియంకు స్థలం కేటాయించాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**-కలెక్టరుతో ఎమ్మెల్యే భేటీ.. పలుఅంశాలపై సుదీర్ఘ చర్చ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో వున్నా విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కూనంనేని భేటీ అయ్యారు, నియోజకవర్గానికి, జిల్లాకు సంబందించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు, క్రీడా స్టేడియం నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు లభించాయని, స్థలం సమస్య తలెత్తకుండా చొరవతీసుకోవాలని కలెక్టరును కోరినట్లు కూనంనేని తెలిపారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి కేటాయించాలని, అదేవిధంగా వేర్ హౌస్ కార్పొరేషన్ గౌడౌన్ల నిర్మాణంకోసం 10 ఎకరాల స్థలం మంజూరు చేయాలనీ, ఆటో నగర్ కోసం అందుబాటులో ఉన్న ఖాళీస్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలని కోరినట్లు తెలిపారు. స్థల కేటయింపులకు సంబందించిన జిల్లా కలెక్టరుకు లేఖలు అందించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు లేఖలు అందించి వత్తిడి తెస్తున్నట్లు కూనంనేని తెలిపారు. విమానాశ్రయం, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, స్పోర్ట్స్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, వేర్ హౌస్ గోడౌన్ల నూతన భవనాలతో కొత్తగూడెం నియోజకవర్గం, అదేవిధంగా ఈ జిల్లా మహానగరాల సరసకు చేరుకుంటుందని కూనంనేని తెలిపారు. వాటి నిర్మాణాలు పూర్తిచేసేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు.

# డిప్యుటేషన్ పై వెళ్లిన వారిని తిరిగి వీకే ఓసికి రప్పించాలి

## వీకే కోల్ మైన్ మేనేజర్ ని కలిసిన రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం వీకే కోల్ మైన్ పలు సమస్యలు పరిష్కరించాలని, డిప్యుటేషన్మీద ఉన్న ఉద్యోగులు అందరినీ తిరిగి రప్పించాలని ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు. బుధవారం వీకే కోల్ మైన్ మేనేజర్ ని కలిసిన వీకే కోల్ మైన్ పలు సమస్యల మీద పిఓ శ్రీరమేష్,మేనేజర్ మురళీ తో చర్చించారు. వి కే సి హెచ్ పి పనులు పూర్తి చేయాలని, ప్లేడే లు కల్పించాలని, మైనింగ్ స్టాఫ్, క్లరికల్ స్టాఫ్ తీసుకు రావాలని, కోల్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని కార్మికులు అందరూ ఇక్కడ పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. దీనికి మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ... ఈ విషయాలను పై అధికారులకు తెలియ జేయడం చేస్తాను అని చెప్పడం జరిగినది. ఈ నెలా ఆఖరు వరకు మ్యాన్ పవర్ తీసుకు వస్తాము అని సానుకూలంగా చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి, ఏరియా కోశాధికారి భీముడు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, స్పోర్ట్స్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజవర్గం లో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

## ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలలో సహాయక చర్యలు

చంద్రగిరి (ఎల్లో సింగం)

చంద్రగిరి నియోజకవర్గంలోని తుఫాన్ ప్రభావతి ప్రాంతాలన్నిటిని ముందుగానే గ్రహించి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రభుత్వ అధికారులకు మరియు NDA కూటమి నాయకులకి సహాయకు చర్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు సహాయక చర్యలు చేపట్టి లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి అండగా నిలిచారు. తుఫాను అంచనా ముందే వేయడం వల్ల చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు తలెత్తలేదు. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు ప్రభుత్వ అధికారులకు కూటమి నాయకులకు అందరూ జాగ్రత్తగా ఉండాలని తుఫాను అంచనా ముందే వేయడం వల్ల చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు తలెత్తలేదు. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు ప్రభుత్వ అధికారులకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. సహాయక చర్యలు కొనసాగుతాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సూచించారు.




# ఆకస్మిక తనిఖీ చేసిన పంచాయతీ కార్యదర్శి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్



మండల కేంద్రమైన హొళగుందలోని సచివాలయం 3 లో మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సచివాల సిబ్బందికి సూచించారు అలాగే సచివాల సిబ్బంది ప్రతిరోజు చేసిన పనులను రికార్డులను నమోదు చేయాలన్నారు ఉన్నతాధికారులు అడిగిన వెంటనే తమ చేసిన పనులను రికార్డుల ద్వారా చూపించాలని పేర్కొన్నారు ఉద్యోగం ఉద్యోగంలా కాకుండా ఒక బాధ్యతగా చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్ చాణిక్య డిజిటల్ అసిస్టెంట్ పవిత్ర మహిళా పోలీస్ భారతమ్మ అర్టికల్చర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు

# కాంప్లెక్స్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు



రాజాం ఎల్లో సింగం

రాజాం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లో ఏడు సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్టు సిఐ కె. అశోక్ కుమార్ తెలిపారు. దాదాపుగా 15-20 మండలాలకు ప్రధాన కూడలి రాజాం.మార్కెట్ కోసం ప్రతీ రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళల ప్రయాణాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో కాంప్లెక్స్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరము ఎంతైనా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రముఖ వైద్యులు సురేష్ కుమార్ సహకారంను కోరామన్నారు. ఆయన వెంటనే స్పందించి, సిసి కెమెరాలు స్పాన్సర్ చేసారన్నారు. వాటిని కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసామని ఆయనతెలిపారు.

**నేరాల పరిశోధనలో సిసి కెమెరాలు కీలక భూమిక**

నేరాల పరిశోధనలో సిసి కెమెరాలు చాలా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని సిఐ చెప్పారు. గతంలో జరిగిన దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల దర్యాప్తులు సిసి కెమెరాల్లోని సిసి పుటేజ్ ల సహకారంతో సాధ్యపడిందన్నారు. ప్రతీ ఒక్కరు చైతన్యవంతులై ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. దీనివల్ల వారి ఆస్తులు, విలువైన వస్తువుల భద్రత జరుగుతుందన్నారు. ఏదైనా నేరం జరిగితే వెంటనే ఛేదించడానికి వీలుపడుతుందని అన్నారు. ప్రజలు చైతన్యవంతులవ్వాలన్నారు. రాజాం ఆర్టీసి కాంప్లెక్స్లో సిబ్బంది నిరంతరం నిఘాతో ఉంటున్నారని తెలిపారు. ప్రస్తుతం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలు ఎన్నో తగ్గుతాయని ఆయన అన్నారు.

# జనసేన జనవాణిలో ప్రజల సమస్యల స్వీకరణ



సీతంపేట అక్టోబర్ 22(ఎల్లోసింగం)

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, అర్జీలు సమర్పించారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల సమస్యలు పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ప్రాంతీయ కో ఆర్డినేటర్ పార్వతి నాయుడు లీగల్ సెల్ ప్రతినిధి శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లో సింగం కుప్పం

కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని గ్రంథాలయాన్ని బుధవారం పరిశీలించడం జరిగింది. శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవనాన్ని మోడల్ గ్రంథాలయంగా నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్మాణం చేపట్టబడుతుంది. ఇందులో భాగంగా బుధవారం గ్రంథాలయాన్ని పరిశీలించి,రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్మాణం చేపట్టబడుతుంది. ఇందులో భాగంగా బుధవారం గ్రంథాలయాన్ని పరిశీలించి, అనువైన స్థలాన్ని గుర్తించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# చిట్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆకస్మిక తనిఖీ

**-ప్రజా సేవలో మర్యాద, కేసుల్లో వేగం తప్పనిసరి: జిల్లా ఎస్పీ**


**-పాత స్టేషన్‌కు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు**





చిట్వేల్, అక్టోబరు 22 (ఎల్లో సింగం ప్రతినిధి)
అన్నమయ్య జిల్లా పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, సమర్థతను పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గం పరిధిలోని చిట్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ నిర్వహణ తీరు, రికార్డులు, నమోదైన కేసుల పురోగతి వివరాలతో పాటు సిబ్బంది సంక్షేమ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ సిబ్బందికి ముఖ్యంగా రెండు అంశాలపై ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రజలతో మర్యాదపోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంతో వ్యవహరించాలని, ప్రజా సేవలో సౌమ్యత పాటించడం తప్పనిసరని సూచించారు.కేసుల విచారణ వేగం నమోదైన కేసుల విచారణను వేగవంతం చేసి, బాధితులకు త్వరిత న్యాయం అందించడంలో ఆలస్యం చేయకూడదని ఆదేశించారు.చిట్వేల్ పోలీస్ స్టేషన్ భవనం పాతది కావడంతో, దానికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. అలాగే, నేరాలకు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్ వ్యవస్థలో సమయానికి, ఖచ్చితంగా అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు.జిల్లా సరిహద్దులో ఉండే ఈ స్టేషన్ పరిధిలోని అనుంపల్లి చెక్‌పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు చేపట్టి, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తులను అరికట్టాలని ఆదేశించారు.సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ , వారి వ్యక్తిగత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్, చిట్వేల్ ఎస్ఐ జి. నవీన్ బాబు తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.శంకరన్ గారి 91వ జయంతి





ప్రజలను పురుగుల్లా,జంతువుల్లా చూసే నాయకులు, అధికారులు,ఉన్న నేటి రోజుల్లో పేదల పక్షపాతి ఎస్.ఆర్. శంకరన్ గారి జీవితాన్ని గుర్తుచేసుకోవ డం అవసరం. బడుగు బలహీనవర్గాల, తాడిత,పిడిత,ఆదివాసుల ఐ.ఏ.యస్, గా పేరుతేచ్చుకొన్నాడు, అసాధ్యలను సుసాధ్యం చేసినవాడు.పేదల అభ్యున్న తి కొరకు దాదాపు120 జీవోలను రూపొందించి తన కీలక నిర్ణయాలతో విశేష మైన మార్పులు తెచ్చాడు. ఆయన ఎక్క డ పోయిన కాలి నడుకన లేదా సైకిల్ రిక్షాలో మాత్రమే వెళ్ళేవాడు వెట్టిచాకిరీ, సాపాయి కార్మిక వ్యవస్థల నిర్మూలనకు కృషిచేసాడు.ప్రజలే తన బంధువులు, ఆయన కలెక్టర్ గా ఉన్నపుడు మహిళ లకు కళాశాలకోసం, వసతి గృహలకో సం, కలెక్టర్ ఆఫిసు అంతపెద్దది ఎందు కని సగభాగం ఇచ్చి చదువులు నడిపిం చాడు.ప్రస్తుతం ఉమ్మడి తెలుగు రాష్ట్రా లలో అన్ని కలెక్టర్ కార్యాలంలోనే అల్ డిపార్ట్మెంట్ ఆఫిసులు నడుపుతున్నా రు.ఎస్.ఆర్.శంకరన్ సార్ తనకు వచ్చే జీతం డబ్బుల నుండి 75'/, శాతం ఎస్సి ఎస్టీల కోసమే ఖర్చుచేసాడు. గుర్తేడు అడవులల్లో ఆదివాసుల భాదలు తెలు కునేదుకు వెళ్ళినపుడు నక్షలైట్లు కిడ్నా ప్ చేసారు.సార్ గురించి తెలుసుకొని వదలిపెట్టారు. ఎస్.ఆర్.శంకరన్ గారి 91వ జయంతి సందర్భంగా గద్దర్ అభిమానుల సంఘం,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, ఘన మైన నివాళులు అర్పిస్తు జోహార్లు తెలిపారు. From-సి.యల్.యాదగిరి, అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం.సేల్. 8008000276.

# ఎమ్మెస్ ఆర్ పురం పాఠశాలను పరిశీలించిన తాసిల్దార్



రాజాం ఎల్లో సింగం
జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఆదేశములు మేరకు, వంగరతహశీల్దార్, పిన్నింటి రామారావు ఎం ఎస్ ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుపరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విద్యార్థులుతో మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెరుగైన సౌకర్యాలు కలిగిన తరగతి గదులను శుభ్రంగా ఉంచి వినియోగించుకుని విద్యార్థులు వారి యొక్క విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరిచేలా ఉపాధ్యాలు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" యొక్క పనితీరును పరిశీలించి, విద్యార్థులుకి అందిస్తున్న భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు.



అడవితల్లి ముద్దుబిడ్డలైన అదివాసీ లు బుక్కెడు బువ్వకోసం భూమికోసం, భుక్తికోసం ఆరాట పడుతుంటే, అడవి పుత్రుడు కొముర %శీ%భీమ్ చలించిపో యి అడవిబిడ్డల హక్కుల కో సం, జల్ -జంగిల్-జామిల్ కోసం, తెల్లదొరలపైనా, నల్లదోరలపైనా, నైజాం సర్కార్ గుండ్డేల పైన సమారశం ఖం పూరించిన గోండు పోరాట యోధు డు కొమురం భీమ్ గారు గిరిజనేతర ఆస్తిత్వం దోపిడీపైన, సామ్రాజ్య వాదంపైన విరోచ్చింతంగా పోరాడి బూటకపు ఎదురుకాల్పులల్లో అమరుడయ్యాడు. కొమురంభీమ్ గారి 125 వ జయంతి సందర్భంగా గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ ఘనమైన నివాళులు అర్పించి జోహార్లు తెలిపారు. From:-సి.యల్.యాదగిరి, అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం. 8008000 276.

# చిట్వేల్ లోతట్టు ప్రాంతాల్లో ఎంపీడీవో ఆకస్మిక పర్యటన

**-యల్లంరాజు చెరువు గట్టు, గుంజనేరు ఉద్ధృతి పరిశీలనబీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: శ్రీనివాసులు సూచన**



చిట్వేల్, అక్టోబర్ 22 (ఎల్లో సింగం ప్రతినిధి)
రైల్వేకోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండలంలో భారీ వర్షాల ప్రభావంతో తలెత్తే పరిస్థితులను అంచనా వేసేందుకు ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం లోతట్టు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజల భద్రత, ఆస్తి నష్టం నివారణ లక్ష్యంగా ఆయన చెరువులు, కుంటలు, నదుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

**-యల్లంరాజు చెరువు పరిస్థితి సమీక్ష**

రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని అతిపెద్ద చెరువులలో ఒకటైన యల్లంరాజు చెరువును ఆయన సందర్శించారు. అక్కడ నీటి మట్టం, చెరువు గట్టుల స్థితిని క్షుణ్ణంగా సమీక్షించారు. మైలపల్లి, రాచపల్లి ప్రాంతాల వద్ద ఉన్న అలుగువంక ఉద్ధృతిని గమనించి, ముంపు ప్రమాదాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.


**-ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలకు హెచ్చరిక**

ముఖ్యంగా గుంజనేరు నది ప్రవాహం ప్రభావం చూపే అవకాశం ఉన్న తుమ్మకొండ మరియు నగిరిపాడు గ్రామ పంచాయతీల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు.

**-ముందస్తు జాగ్రత్తలపై ఎంపీడీవో ఆదేశాలు**

ఈ నెల 25వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు ముందస్తుగా ఆహార పదార్థాలు మరియు ఇతర అవసరమైన వస్తువులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.అలాగే, మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కి చేరవేయాలి.ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఉపయోగించేందుకు అవసరమైన యంత్రాలు (పంపులు, జె.సి.బి.లు వంటివి), సిబ్బందిని సిద్ధంగా ఉంచాలి.ఈ పర్యటనలో ఎంపీడీవో వెంట డిప్యూటీ ఎంపీడీవో రమణ, సీనియర్ సహాయకుడు సుబ్బారాయుడు పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ సునీల్‌కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ



రాజాం ఎల్లో సింగం
రాజాంమండలంలోని కొండంపేట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ధర్మ శాస్త్రా హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం 12 వ రోజు అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# కొమరం భీమ్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు



ఏలూరు ఎల్లో సింగం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22
కొమరం భీమ్ జయంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతి స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీమ్ త్యాగాలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, జడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపిపి కోర్సా పోశమ్మ, ఎంపీటీసీలు సున్నం సురేష్, నాలి శ్రీనివాస్, సర్పంచ్ కోర్సా వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పూనెం ఆదిత్య, కొమరం భీమ్ యూత్ చిర్రి శ్రీనివాస్, చిర్రి వెంకటేశ్వరరావు, పద్దం వెంకట కృష్ణ, తెల్లం హేమంత్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్ తో మహిళలకు ఎన్నో ప్రయోజనాలు....

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వన్ స్టాప్ కేంద్రాలతో మహిళలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురానికి కొత్తగా మంజూరైన వన్ స్టాప్ కేంద్రం నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ప్రభుత్వం విప్ జగదీశ్వరిలతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. అర్చకుల పూజాదికాలతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తదితరులు కేంద్రం నిర్మాణం సజావుగా త్వరగా సాగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ మహిళలు కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని అందులో ఈ వన్ స్టాప్ కేంద్రాలు కూడాఉన్నాయని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో మహిళలు ఫిర్యాదులు పోలీసు రక్షణ తదితర అనేక అవకాశాలు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసింది తప్ప ఎవరికీ ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జెసి, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

### తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని కలిసిన ముస్లిం మైనారిటీలు


హొళగుంద,ఎల్లో సింగం
ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లను హొళగుంద మండల ముస్లిం మైనార్టీలు ఆలూరు క్యాంప్ ఆఫీసు నందు పెద్ద ఎత్తున కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ముస్లిం కమ్యూనిటీ సంబంధించిన ప్రధాన సమస్యలను వారికి వివరించారు.టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చినందుకు సంతోషదాయకమని అన్నారు.తెలుగుదేశం పార్టీతోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమని, ముస్లిం కమ్యూనిటీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం హొళగుంద మండల జమియతే అహలె హదీస్ కమిటీలో ఎన్నికైన సభ్యులకు వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కమ్యూనిటీకి సంబంధించిన ఏ సమస్య ఉన్న, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న తమ దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ముస్లిం మైనార్టీల దీవెనలు తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ టిడిపి సీనియర్ నాయకుడు అబ్దుల్ సుబాన్, జమీయతే అహలే హదీస్ నూతన కమిటీ అధ్యక్షులు సాదిక్, ఉపాధ్యక్షులు వలి, అబ్దుల్ సుభాన్,సెక్రటరీ సమీవుల్లా జామాయి,జాయింట్ సెక్రటరీ జాకీర్,మసీదుల ఇమామ్ లు,నాయకులు జిలాన్,సిబిఎన్ ఆర్మీ మోయిన్,సుభాన్, యువనాయకులు ఇబదుల్లా,చాంద్, ఇలియాస్,అమాన్,రహంతుల్లా, తాహెర్,శాలి అమాన్,జఫ్రుల్ల,ఫరూక్,వలి బాషా, అల్తాఫ్,మున్నా,సర్దార్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# రామవరం లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణం లోని అంబేద్కర్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం ప్రాంతం పోరాటాల గడ్డని ఇక్కడ ఎంతోమంది నాయకులు అనేక సందర్భాలలో ఉద్యమాలు నిర్వహించి అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు ఈ కమ్యూనిటీ హాల్ కి పంచాయతీరాజ్ నుండి 10 లక్షల నిధులు మంజూరయ్యాయని వాటితో ఇప్పుడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని నిర్మాణం పూర్తి చేసే విధంగా అదనంగా మరో 10 లక్షలు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం రామవరం అంబేద్కర్ భవన్ (మాదిగ సంక్షేమ సంఘం) జిల్లా నాయకత్వం ఎమ్మెల్యే కూనంనేని తో పాటు సాబీర్ పాషా లను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, టూ టౌన్ సిఐ ప్రతాప్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఎస్.కె ఫయుం, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్,మర్రి గోపికృష్ణ, తూముల శ్రీనివాస్, పేయ్యాల రంగారావు, గుత్తుల శ్రీనివాస్,ఎస్.కె ఖయ్యూం, పాటి మోహన్, షాహిన్, మద్దెల విజయలక్ష్మి, జహీర్, రణధీర్, రసూల్ ,మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు మాతంగి లింగయ్య, కొత్తూరు మదనయ్య, కూరగాయల శ్రీను, సిహెచ్ కుమారస్వామి, సావటి స్వామి,కంపెల్లి దుర్గయ్య , కొత్తూరు రవి, మాటేటి అంజయ్య, చాట్ల హనుమంతు, ఓడ్డూరి హరిబాబు, గడ్డం రాజశేఖర్, మధు కృష్ణ, మద్దికుంట గణేష్, కొత్తూరు చుక్కయ్య, ఆవునూరి చంద్రయ్య, ఇల్లందుల పోచయ్య, కే.నర్సయ్య నాగెల్లి రామకృష్ణ,నమిల్ల శేఖర్, శ్యాం బాబు, అన్నవరం నాగుల మీరా, తదితరులు పాల్గొన్నారు.



# కాలువ గట్టును పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి నియోజకవర్గంలోని తెర్లాం మండ లం, గంగన్నపాడు గ్రామం చుట్టుపక్కన ఉ న్న చెరువులకు సంబంధించి, ఈమధ్య కురి సిన వర్షాలకు చెరువుల వోలు పారే క్రమం లో, కాలువ ద్వారా ప్రవహించవలసిన నీరు సరైన గట్టు లేనందున గ్రామంలోకి ప్రవేశించ డం జరిగింది. ఈ సమస్యను ఎమ్మెల్యే బేబి నాయన దృష్టికి గ్రామ పెద్దలు తీసుకువెళ్లా రు. బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలి సి కాలువను సందర్శించారు. ఈనేపథ్యం లో గత ప్రభుత్వ హాయాంలో కాలువగట్టు నిర్మాణం ప్రారంభించినప్పటికీ, సకాలంలో బిల్లులు చెల్లించనందున మధ్యలోనే నిర్మా ణ పనులు ఆగిపోయాయన్న విషయం తె లుసుకున్న ఎమ్మెల్యే బేబినాయన అధికారు లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు, వారు తయారు చేసిన ఎస్టిమేట్ ను గత నెలలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు అందజేయడం జరిగిం దని చెప్పారు. త్వరలోనే నిధులు మంజూ రు చేయించి, కాలువ గట్టు పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో గంగన్నపాడు టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు..

# మార్సిస్ పైనాపిల్ సాగుపై రైతులకు శిక్షణ



సీతంపేట అక్టోబర్22(ఎల్లోసింగం)
సీతంపేట మండలం పిపి ఈతమనుగూడ పంచాయతీ ఇప్పగూడలోఐసిఎఆర్ - డిసిఆర్ పుత్తూరు వారి సౌజన్యంతో మారిసష్ పైనాపిల్ రైతులకుబుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పైనాపిల్స్ ఏ విధంగా పెంచాలి,పంటను ఎలా సంరక్షణ చేయ్యాలి, మూడేళ్లకు నాలుగుసార్లు పంట దిగుబడిపొందాలని తెలిపారు. జీడి పంట యాజమాన్యం కోసం రస్తాకుంటుబాయి కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసరాజు రైతులకు అవగాహన కల్పించారు. పెద్దింటిసూర్యనారాయణ పొలంలో డెమో చేసి మొక్కలు ఎంత దూరం నాటినట్లు అయితేరైతుకు ఎంత ఉపయోగమనే విషయంపై రైతులకు వివరించారు. పంట దిగుబడిపొందేందుకు పశువులు ఎరువు, ఘన, ద్రవజీవామృతం, ఇత్రలిన్, కాల్షియంకార్బోనేట్, యూరియాల మిశ్రమాలను ఉపయోగించి పూతను త్వరగా రాబట్టిపంటకు అవసరమయ్యే సీజన్లో పొందవచ్చునని తెలిపారు. ఈ శిక్షణకు బిల్లమడ,ఇప్పగూడ, పాత రేగులగూడ గ్రామాల నుంచి 25మంది రైతులు శిక్షణలోపాల్గొన్నారు. వెలుగు అసోసియేషన్ కొత్తూరు నుంచి ఏరియా కోఆర్డినేటర్ పి. నాగేశ్వరరావు, మిన్నారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు ఎస్.పార్వతి,ఆదిలక్ష్మిశిక్షణలోపాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ

## ఆలయ చైర్మన్ మహేశ్ యాదవ్ జన్మదిన వేడుకలు

తిరుపతి (ఎల్లో సింగం)
తిరుపతి నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంట్ వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కోణంగి శ్రీరాములు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు నిర్వహించారు



# శ్రీకపిలేశ్వరాలయంలో విశేషపూజ హోమ మహోత్సవాలు ప్రారంభం





తిరుపతి ఎల్లోసింగం)
తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం గణపతి హోమంతో విశేషపూజహోమ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు.అక్టోబర్ 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. అక్టోబర్ 27న దక్షిణమూర్తి హోమం అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.అక్టోబర్ 28న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. అక్టోబర్ 29న కాలభైరవ హోమం జరుగనుంది.అక్టోబర్ 30 నుండి నవంబర్ 07వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం (చండీహోమం), నవంబరు 08 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం) నిర్వహించనున్నారు. నవంబరు 18న మహా శివరాత్రి, శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. నవంబర్ 19న ధర్మ శాస్త్ర హోమం, నవంబర్ 20వ తేదీన శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ కె. పి. చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రవికుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా కేన్సర్ వైద్య పరీక్షలు



సీతంపేట అక్టోబర్ 22(ఎల్లోసింగం)
సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో ఈనెల 23న సీతంపేట ఏరియాఆసుపత్రిలో జెమ్స్ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యుల ద్వారా ఉచిత కేన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత కేన్సర్ వైద్య శిబిరం ద్వారా వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే మోమోగ్రఫీ, అల్ట్రాసౌండ్, పాప్ స్మియర్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే వంటిపరీక్షలుఉచితంగాచేయనున్నట్లు తెలిపారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి నుంచి ప్రముఖఆంకాలజిస్ట్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. కావునఈ అవకాశాన్ని సీతంపేట ఐటిడి ఏపరిధిలోని ప్రజలంతా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిఒ కోరారు.

# రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, :ఎల్లోసింగం)
జిల్లాలో నెలకొన్న పలు రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.
బుధవారం ఆయన కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవితో కలిసి రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు.
సమావేశంలో ప్రధానంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలపై సానుకూల ప్రజా దృక్పథం (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ %-% ఐవిఆర్ఎస్) నివేదిక, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, భూమి పరాయీకరణ, భూసేకరణ సమస్యలు, అందరికీ ఇళ్ళు, శ్మశాన వాటికలు, వాట్స్ యాప్ సూచనలు, కోర్టు కేసులు, సీనియర్ సిటిజన్స్ కేసులు, ధాన్యం సేకరణ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, రీసర్వే పురోగతి, ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు, ఉద్యోగుల ఫిర్యాదులు (గ్రీవెన్స్), ఐ గాట్ కర్మయోగి, బ్యాంకు ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వ జీత ప్యాకేజీ అప్డేట్ తదితర అంశాలపై ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు సెషన్ లుగా సుదీర్ఘంగా చర్చించారు.
పొలాలు, ఇళ్ల స్థలాలకు సర్వే చేయాలని అర్జీ పెట్టుకున్న దరఖాస్తుదారుల విషయంలో నిర్లక్ష్యం సరికాదని సర్వేయర్లకు సూచించారు.
జిల్లాలో ధాన్యం సేకరణ అత్యంత ప్రాధాన్యత అంశమని, గత ఏడాది ఖరీఫ్ సీజన్లో కొన్ని ఇబ్బందులు పడ్డామని గుర్తు చేస్తూ, ఈసారి అలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తగినన్ని గోనె సంచులు సిద్ధం చేసుకోవడం, రవాణ వాహనాలను సమకూర్చుకోవడం పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 312 రైతు సేవా కేంద్రాల (ఆర్ ఎస్ కె) ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, సుమారుగా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, 99 శాతం ఈ పంట నమోదు పూర్తయినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.
లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 5,17,835 కార్డులకు 4,75,549 కార్డులు పంపిణీ చేశారని, మిగిలిన 42,286 కార్డుల పంపిణీ తరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ బ్యాంకు ఖాతాలను రాష్ట్ర ప్రభుత్వ జీత ప్యాకేజీకు అప్డేట్ చేయించుకోవాలని, దీనివల్ల ఉచిత బీమా వంటి ఎన్నో వ్యక్తిగత ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఇంకా 119 మంది ఉద్యోగులు చేసుకోవాల్సి ఉందని, మిగిలిన వారు కూడా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని, కార్డులు డౌన్లోడ్ చేసుకోనివారు ఇంకా 125 మంది ఉద్యోగులు ఉన్నారని, అనుకోని పరిస్థితుల్లో ఇది ఎంతో అక్కరకొస్తుందని గుర్తు చేశారు.జిల్లాలో జరుగుతున్న 3వ దశ రీసర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సూచిస్తూ క్షేత్ర స్థాయిలోని సమస్యలపై ఆరా తీశారు. గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, 13వ నోటిఫికేషన్ జారీ చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరంమేరకు అదనపు సిబ్బందిని డిప్యూటేషన్ పద్ధతిలో నియమించుకోవాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, సర్వే ఏడి జోషిలా, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి పోతురాజు, డీఎస్ఓ జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, తదితర శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండండి

## కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి ఎల్లోసింగం)
అల్పపీడనంతో కురుస్తున్న వర్షాల్లో నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సాయం అందించేందుకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో బుధవారం కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన ఇంకా రెండు రోజులు నగరంలో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సాయం అందించేందుకు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యాలయంలో 24గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్లు 0877 222356776, 9000822909 లో అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. వర్షాల వలన త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించి, క్లోరైనేషన్ చేయాలనీ తెలిపారు. ఎక్కడైనా నీటి కలుషితం జరిగితే సరఫరా ఆపి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్లు గుంతలు పడితే, వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మురికినీటి డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని తెలిపారు. ఎక్కడైనా మ్యానహోల్ ఓపెన్ చేస్తే బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపైన చెత్త కుప్పలు, బురద తొలగించి బ్లీచింగ్ వేయాలని తెలిపారు. ఎక్కడైనా చెట్లు పడేలా ఉన్నా, విద్యుత్ అంతరాయం ఏర్పడినా కంట్రోల్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. పురాతన భవనాల్లో నివాసం ఉండొద్దని ప్రజలకు సూచించారు.

# ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలి



గుంటూరు, ఎల్లోసింగం)
ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గుంటూరు రెవిన్యూ డివిజన్ రెవిన్యూ అధికారుల సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సర్వే నంబర్ల వారీగా ఆక్రమణలు గుర్తించి, వాటి జాబితా రూపొందించాలన్నారు. రెవిన్యూ, సర్వేశాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. రెవిన్యూ, సర్వేశాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారుకోర్టు కేసులు ఉన్న స్థలాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలను సైతం సిద్ధం చేయాలని సూచించారు.

**ప్రజలు ఇబ్బంది పడరాదు"**

రెవిన్యూ సమస్యల పట్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురి కారాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పి.జి.ఆర్.ఎస్ తో వచ్చే ప్రతి సమస్యను హృదయ పూర్వకంగా అవగాహన చేసుకుని, వారి స్థానంలో ఆలోచించి వాస్తవ పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బందులకు ఉద్దేశ్య పూర్వకంగా గురి చేస్తున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తప్పవని అన్నారు. నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మ్యుటేషన్ లో ఎటువంటి పిర్యాదులు ప్రజలను ఇబ్బందులకు ఉద్దేశ్య పూర్వకంగా గురి చేస్తున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తప్పవని అన్నారు. నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మ్యుటేషన్ లో ఎటువంటి పిర్యాదులుఉండరాదని అన్నారు. నిర్దేశిత విధానంలో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా పక్కాగా ముందస్తుగా ఇవ్వాలని చెప్పారు. వి.ఆర్.ఓ లు, సర్వేయర్లు గ్రామ సభల నిర్వహణలో సక్రమంగా చేపట్టే విధంగా పర్యవేక్షణ జరగాలని అన్నారు.జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రానున్న ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని అన్నారు. వ్యవసాయ ఎరువుల పంపిణీని పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# వైసిపి హయాంలో తీసుకున్న అక్రమ రుణాల సంగతి తేల్చండి

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- సరైన సమాచారంతో రాకపోవడంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం
- పిఎసిఎస్ పాలకవర్గం, సంఘ సిబ్బంది, ఏడిసిసి, డీసీఎంఎస్ అధికారులతో సమావేశం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలి
- రైతులందరికీ యూరియా, ఎరువులు అందాలన్న సునీత

అనంతపురం, :ఎల్లో సింగం

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీలో మీకు ఇచ్చిన పదవులను రైతులకు మెరుగైన సేవలందించే ఒక మంచి అవకాశం లాగా భావించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా రుణాలు తీసుకున్నారని అసలు భూమిలేని వారు, సభ్యత్వం లేని వారు కూడా రుణాలు తీసుకున్నారన్నారు. వీటిపై అధికారులు సమగ్రమైన విచారణ చేయించాలన్నారు. గత వారం రోజుల నుంచి సమావేశం ఉందని చెప్పినప్పటికీ ఎందుకు సరైన సమాచారంతో రాలేదని ప్రశ్నించారు. అర్హులకు అన్యాయం చేస్తూ పార్టీల పేరుతో రుణాలు ఇచ్చుకుంటూ పోతే సొసైటీల ఉద్దేశం ఎలా నెరవేరుతుందని అన్నారు. ఇకనుంచి ఇలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలు గురించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ కూడా చేయాలన్నారు. ఏడిసిసి బ్యాంకు తరపున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాలని చైర్మన్ కేశవరెడ్డిని కోరారు. అలాగే ఎక్కువగా రుణాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇటు రైతులకు ఎరువులు,



యూరియా సకాలంలో అందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ కు సూచించారు. తరచూ దీనిపై సమీక్షలు జరిపితే అవసరాలు, సమస్యలు ఏంటన్నది తెలుస్తుందన్నారు. రాప్తాడు పరిధిలో ఆత్మకూరు, రాప్తాడుకు తక్కువగా ఎరువులు వచ్చాయని.. పట్టణ ప్రాంతం ఉన్న అనంతపురం రూరల్ కు ఎక్కువగా ఎరువులు యూరియా వచ్చిందన్నారు. ఇది ఏ విధంగా జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా.. వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇకపై నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దామాజపల్లి నరసింహులు, కనగానపల్లి నెట్టెం వెంకటేశ్వర్లు, రామగిరి ముత్యాలు, యాలేరు కృష్ణమోహన్ చౌదరి, మరూరు గోపాలు, ముట్టాల లింగన్న, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి, రాచానపల్లి పాములరాయి రఘు, చియ్యేడు లక్ష్మీనారాయణ, అన్ని సొసైటీల సీఈఓలు, సిబ్బంది, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, మేకల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసినవారిపై చర్యలు తప్పవని హెచ్చరిక

- ఎవరినీ కొమ్ముకాసే పరిస్థితులు కూటమి ప్రభుత్వంలో ఉండవ్
- ఘటనపై పోలీసులు తక్షణం స్పందించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసారు
- సరైన ఆధారాలతో తల్లి దండ్రులను తప్ప ఇతరులను హాస్టల్ దగ్గరకు అనుమతించకూడదు
- వైసిపి వాళ్ళు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలే తప్ప రాజకీయం చేయడం తగదు
- హాస్టల్స్ కి కనీస సదుపాయాలు కూడా కల్పించనివాళ్ళు విమర్శలేల
- బిసి హాస్టల్ బాలిక ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం : ఎల్లో సింగం

నగరంలో ఒక బిసి హాస్టల్ కి చెందిన బాలికపై జరిగిన అఘాయిత్య ఘటనకు సంబంధించి చర్యలు తీవ్రంగానే ఉంటాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. తప్పుచేసినవారికి కొమ్ముకాయడం ఉండదని ఆయన స్పష్టంచేసారు. ఈ ఘటనపై పిర్యాదు అందినవెంటనే పోలీసులు ఎఫ్ ఐ ఆర్ కట్టారని ఆయన గుర్తుచేసారు. స్థానిక బిసి హాస్టల్ లో 10వ తరగతి విద్యార్థినిని అజయ్ అనే యువకుడు తీసుకెళ్లి, మరో యువకుడితో కల్సి అత్యాచారం చేసినట్లు వచ్చిన వార్తపై ఎమ్మెల్యే వాసు స్పందించారు. వివరాలు ఆరా తీశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే వాసు తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సోదరుడు సాకుతో వచ్చిన ఆ యువకుడితో బయటకు వెళ్ళడానికి వార్డెన్ పై వత్తిడి తెచ్చి సదరు బాలిక వెళ్లడం, అక్కడ మరో యువకుడితో కల్సి లాడ్జికి వెళ్లి రెండు గంటల తరవాత తీసుకొచ్చి దేవీచౌక్ లో వదిలేసి వెళ్లినట్లు, వంటిపై గాయాలు చూసి వార్డెన్ ఆరా తీయడంతో విషయం మొత్తం చెప్పడం, దీనిపై కాకినాడలో ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు, దీంతో వారు వచ్చి టు టౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెల్సిందని ఆయన పేర్కొన్నారు. దీపావళి రోజు అర్ధరాత్రి 12గంటలు దాటాక వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందించి ఎఫ్ ఐ ఆర్ కట్టారని ఆయన అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఒక గుణపాఠం గా నేర్చుకుని , తల్లిదండ్రులకు తప్ప ఇతరులెవరు వచ్చినా వాళ్ళతో మాట్లాడ్డానికి గానీ, బయటకు వెళ్ళడానికి అనుమతించకూడదని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ఆధార్ కార్డుల ఆధారంగా వారిని అనుమతించాల్సి ఉందన్నారు. ఎక్కడో జొన్నాడ నుంచి వచ్చిన యువకుడు ఈవిధంగా అబద్ధాలు చెప్పి బాలికను తీసుకెళ్ళడం దారుణమన్నారు. లోకంలో మంచితో పాటు చెడు కూడా ఉంటుందని, ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. తప్పు జరిగాక చర్యలు తీసుకోవడం కంటే తప్పు జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు ఎంతోనమ్మకంతో చదువుకోడానికి పంపించినపుడు ఎలాంటి వత్తిడులకు లోనుకాకుండా, తల్లిదండ్రులకు మచ్చరాకుండా చూడాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. ఏ ఐ టెక్నాలజీ కూడా రావడంతో మరిన్ని ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఇక మగపిల్లలకు తల్లిదండ్రులు కూడా సంస్కారం నేర్పాలని, ఆడపిల్లల విషయంలో చెడు ఆలోచనలు చేయకుండా చూడాలని, లేనిపక్షంలో ఇలాంటి కేసుల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ ఘటనలో వార్డెన్ కి కూడా నోటీసు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. అల్లరి మూకల సంగతి ప్రభుత్వం సిరియస్ గా తీసుకుంటుందని అన్నారు. వైసిపి వాళ్ళు హాస్టల్ దగ్గరకు వెళ్లి హడావిడి చేయడం, బాలిక పేరు మీడియాలో చెప్పడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి విషయాల్లో నిర్మాణాత్మక సూచనలు చేయాలి తప్ప రాజకీయం చేయడం ఇలాంటి విషయాల్లో నిర్మాణాత్మక సూచనలు చేయాలి తప్ప రాజకీయం చేయడంతగదన్నారు. అధికారంలో ఉన్నపుడు హాస్టల్ లో టాయిలెట్స్ వంటి కనీస





సదుపాయాలు కూడా కల్పించకుండా ఇబ్బందులు కల్పించి, ఇప్పుడు రాద్ధాంతం చేయడం వింతగా ఉందన్నారు. ఆ జీవోలు ఉన్నాయి ఈ జీవోలు ఉన్నాయి అనడం కాదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. లిక్కర్ షాపుల్లో డిజిటల్ లావాదేవీలు చేయాల్సి ఉంటె వైసిపి హయాంలో నగదు లావాదేవీలు చేసారు కదా అని ఆయన ప్రశ్నించారు. నిజంగా బాధ్యత ఉంటె మహిళా నాయకురాలిని పంపించి విచారించి, తగు సూచనలు చేయిస్తే, అవి ఆమోదయోగం అయితే స్వీకరిస్తామని ఎమ్మెల్యే వాసు అన్నారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# శ్రీవారి నిధుల తో గుండె మడగల గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి ఘనంగా భూమి పూజ..!

**- విశిష్ట అతిథులుగా హాజరైన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్..బీ!**

**-వర్షాన్ని సైతం లెక్కచేయక భూమి పూజ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు భక్తులు..!**

వింజమూరు ఎల్లో సింగం

ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో శ్రీవారి కోటి రూపాయల నిధులతో శ్రీ సీతా రామాంజనేయ ఆలయానికి భక్తుల జయజయ ద్వానాలు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. విశిష్ట అతిధులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, పూజించిన ఇటుకలను అందజేశారు. వేద పండితుల వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం శ్రీ సీతారామాంజనేయ స్వామి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

అంతకుముందు ఆలయ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారికి గుండె మడగల గ్రామస్తులు , స్థానిక ప్రజా ప్రతినిధులు అపూర్వ స్వాగతంపలికారు. పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చుతూ పూలను వెదజల్లారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కోటి రూపాయలు నిధులను మా నియోజకవర్గంలోని గుండెమడుగుల గ్రామానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి, అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కోటి రూపాయల టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో గుండె మడకల గ్రామంలోశ్రీసీతారామాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.గుండెమడకల గ్రామంతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని ఈ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు.

ఈ ఆలయ నిర్మాణం కోసం స్థానిక నాయకులు, మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి గ్రామస్తులు పలుసార్లు విజ్ఞప్తి చేశారని తెలిపారు.నేడు ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని, ఆలయ నిర్మాణం తర్వాత కూడా ధూప దీప నైవేద్యానికి, శ్రీవారి ట్రస్ట్ ద్వారా నిధులు సమకూరు స్థానాన్ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5600 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు. మా నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో సోమశిల హై లెవెల్ పేస్ టు ద్వారా నేను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఐదు రిజర్వాయర్లను మంజూరు చేశామని, అంకినపల్లి ఓబుల్ రెడ్డి కృషితో వింజమూరు మండలం గుండుమడుగుల గ్రామం చెరువును ఆరో రిజర్వాయర్ గా పనులు వచ్చే పట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారినందున, కొంత ఆలస్యం జరిగిందని, రైతులకు ఇబ్బంది లేకుండా, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లి నిధులను తీసుకువచ్చి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

అంకినపల్లి ఓబుల్ రెడ్డి, గుండుమడుగుల రిజర్వాయర్ కి ఏ పేరు పెట్టమంటే ఆ పేరు పెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ సహకారంతో ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అతిధులను గజమాలతో శాలువాలు తో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవులు నాయుడు,రీజనల్ జాయింట్ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, డి ఈ సిహెచ్ శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త చీమల





వెంకటరత్నారెడ్డి, చీమల శ్రీనివాసులు రెడ్డి, చీమల విజయభాస్కర్, చీమల వెంకటేశ్వర రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, అంకినపల్లి పుల్లారెడ్డి, చీమల రాముంరెడ్డి, చీమల భాను ప్రతాపరెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, అంకినపల్లి శివశంకర్ రెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, ఉండేలా గురవారెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, గాలి నరసప నాయుడు, బుర్రాల శ్రీనివాసుల యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, మాజీ జడ్పిటి సి సభ్యులు దామా మహేష్, దుత్తలూరు మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మాజీ జడ్పిటిసి పాముల సుబ్బరాయుడు, మల్లంపాటి గురవయ్య నాయుడు, కూనల వెంకటేశ్వర్లు నాయుడు, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దిండు మహేష్, విశ్రాంతి డిఎం అండ్ హెచ్ ఓ కే మా శిలామణి, వంశీ నాదెళ్ల, ఇతర నాయకులు భక్తులు అధికారులు తదితరులు ఉన్నారు.

---

# నవంబర్ 16న ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల కార్తీక వనసమారాధన

**-జాతి సమైక్యత కోసం వన సమారాధనలు**

**-వన సమారాధన పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి**

**-రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేద్దాం -మంత్రి సుభాష్**

అమలాపురం:ఎల్లో సింగం

అమలాపురం: వచ్చే నవంబర్ 16న అమలాపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అమలాపురంలోని కొంకాపల్లి ఎత్తురోడ్డు వద్దగల శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద జరిగిన సన్నాహక సమావేశంలో మంత్రి సుభాష్ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, శెట్టిబలిజ సంఘం పెద్దలు వాసంశెట్టి సత్యం తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా,జాతి ఐక్యత కోసం ప్రతి ఏడాది భారీ స్థాయిలో కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధించుకోవడం సాధ్యమన్నారు. శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు పునః రంకితమవుదామన్నారు. వచ్చే నెలలో తాను ప్రకటించిన కోటి రూపాయల విరాళాన్ని ఎస్ ఏ ఎఫ్ నిధికి జమ చేస్తానని అన్నారు. కొంతమంది రాజకీయ స్వార్ధపరులు తమ స్వలాభం కోసం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని తిప్పి కొడుతున్నానన్నారు. అలాంటి వారికి ప్రజలే బుద్ధి, గుణపాఠం చెబుతారన్నారు. కుల ఐక్యత వల్లే తనకు మంత్రి పదవి వచ్చిందని సగర్వంగా చెప్పారు. జాతిని తాకట్టుపెట్టే నేతలను దూరంగా పెట్టాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రిలో పదవతరగతి పరీక్షలలో 500 పైబడిన మార్కులు సాధించిన ప్రతీ శెట్టిబలిజ విద్యార్థినీ, విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శెట్టిబలిజ సోదరులకు తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న శెట్టిబలిజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని గుత్తుల మీరా కుమార్ తెలియజేశారు. ఈ వనసమారాధనకు ఉభయ గోదావరి జిల్లాలోని పలు మండలాలలో ఉన్న శెట్టిబలిజ సోదరీమణులకు వనసమారాధనకు వచ్చేందుకు వీలుగా ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు రాష్ట్రంలో శెట్టిబలిజ సోదరులకు తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న శెట్టిబలిజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని గుత్తుల మీరా కుమార్ తెలియజేశారు. ఈ వనసమారాధనకు ఉభయ గోదావరి జిల్లాలోని పలు



మండలాలలో ఉన్న శెట్టిబలిజ సోదరీమణులకు వనసమారాధనకు వచ్చేందుకు వీలుగా ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ వనసమారాధనను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ కార్తీక వనసమారాధన ఆహ్వాన పత్రికను రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే కుడుపూడి సూర్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు,గుత్తుల మీరాకుమార్,వాసంశెట్టి సత్యం, కడలి ఈశ్వరి,పెచ్చెట్టి విజయలక్ష్మి,మట్టపర్తి భారతి తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దొంగు శ్రీను, చొల్లంగి వెంకటరమణ, రాయుడు సత్యరుషి, చూట్టూరి పెదబాబు, ఉభయ గోదావరి జిల్లాలోని శెట్టిబలిజ సంఘ సోదర,సోదదీమణులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీ - నీవా నీరు రాకతో గ్రామాల్లో సంతోషం కనిపిస్తోంది

## ప్రతి చెరువును నింపాలన్నదే తమ లక్ష్యం.. పరిటాల సునీత

### ఆలమూరు చెరువుకు జలహారతి, సారె సమర్పణ

హంద్రీ – నీవా కాలువ నీళ్లు రాకతో రాప్తాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సంతోషం కనిపిస్తోందని ఎమ్మెల్యే పట్టాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు చెరువుకు హంద్రీ – నీవా నీరు చేరి మరువపారడంతో ఆమె గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్తులు ఆమెకి ఘన స్వాగతం పలికారు. చెరువుకు నీరు చేరి మరువ పారడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ గంగపూజ నిర్వహించి.. జల హారతి ఇచ్చారు. చెరువుకు నీరు చేరి మరువ పారడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ గంగపూజ నిర్వహించి.. జల హారతి ఇచ్చారు. గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు రాదని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు గతం కంటే ఎక్కువగా అన్ని చెరువులకు నీరు అందుతోందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు దుష్ప్రచారం మానాలన్నారు.. ఇప్పటికైనా వైసీపీ నాయకులు దుష్ప్రచారం మానాలన్నారు..వారి హయాంలో ఎన్ని చెరువులకు నీళ్లు ఇచ్చారో సమాధానం చెప్పే ధైర్యం కూడా వారికి లేదన్నారు. అవకాశం ఉన్న ప్రతి చెరువుకు మీరు అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు...



# యాదవుల అభ్యున్నతికి చంద్రబాబు ప్రభుత్వం గట్టి చర్యలు

**-విజయవాడలో యాదవ కార్పొరేషన్ రెండవ బోర్డు సమావేశం**

**-గ్రామీణ యాదవుల పశుమేత భూముల రక్షణపై కమిటీ తీర్మానం**

**-యువత కోసం స్కిల్ ట్రైనింగ్, సబ్సిడీ రుణాల ప్రణాళికలు**

**-అమరావతిలో యాదవ భవన్‌కు స్థలం, నిధుల కోసం విజ్ఞప్తి**

**-టీటీడీ ఆలయాల్లో యాదవులకు ప్రథమ దర్శన హక్కు కోరింది కమిటీ**

**- చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్**

విజయవాడ, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశం విజయవాడ బీసీ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అధ్యక్షత వహించగా, సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఉమాదేవి, డైరెక్టర్లు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. సభలో ముఖ్యంగా, గ్రామీణ యాదవుల కులవృత్తుల అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, పశువుల మేత భూముల రక్షణ, అమరావతిలో యాదవ భవన్ నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. పశువుల ఆధారిత జీవనాన్ని కొనసాగిస్తున్న యాదవులకు కాటమరాజు భూములు అనే మేత భూములను ప్రభుత్వ పరంగా రక్షించాలని తీర్మానించారు. చదువులు పూర్తి చేసిన యాదవ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు, సబ్సిడీ రుణాలు, చిన్న పరిశ్రమల స్థాపనకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు చేయబడినట్టు కమిటీ తెలిపింది. అదనంగా, తెలంగాణలో నిర్వహించే సదర్ ఉత్సవాన్ని తిరుపతిలో ప్రారంభించేందుకు అధికారికంగా ప్రకటన రావాలని, టీటీడీ ఆలయాల్లో తెలంగాణలో నిర్వహించే సదర్ ఉత్సవాన్ని తిరుపతిలో ప్రారంభించేందుకు అధికారికంగా ప్రకటన రావాలని, టీటీడీ ఆలయాల్లో యాదవులకు ప్రథమ దర్శనం హక్కు కల్పించేందుకు చట్టసభలో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశం



ముగింపులో చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ, “యాదవుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోంది. కమిటీగా మనం ప్రభుత్వానికి మద్దతుగా, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి” అని అన్నారు. గత బోర్డు మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలపై ప్రభుత్వ స్పందనలపై సమీక్ష జరిపారు. ప్రతి జిల్లాలో యాదవుల సమస్యలపై కలెక్టర్, బీసీ అధికారుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు నక్క నారాయణమూర్తి, బాలకృష్ణ యాదవ్, దూళి రంగనాయకులు, నాగరాజు జంగిర్ల, మహేష్ బాబు, జగదీశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ప్రారంభం....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలోని స్థానిక చిన బజారు జంక్షన్ లో ఉన్న రామ మందిరంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బొబ్బిలి కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలిరోజు స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన, పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు చేతుల మీదుగా అన్న సమారాధనకు శ్రీకారం చుట్టారు. నిరుపేదలకు ఆహార పొట్లాలను ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏడాది పొడవునా కొనసాగాలని నిర్ణయించినట్లు కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బరాటం గిరి, శ్రీనివాసరావు, హరినాథ్, జేసీహెచ్ నారాయణమూర్తి, శంకా గౌరీపతి తదితరులు పాల్గొన్నారు...

## విద్యుత్ శాఖ సీఎండిని కలిసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందులఎల్లో సింగం (

ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ దక్షిణ ప్రాంత కార్పొరేషన్ లిమిటెడ్ సీఎండి శివ శంకర్ లోతేటినీ పశ్చిమ రాయల సీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుపతిలోని సిఎండి కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఎండి శివ శంకర్ లోతేటి కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యుత్ సమస్య లు, ముఖ్యంగా వ్యవసాయ కనెక్షన్లు, విద్యుత్ మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. శివ శంకర్ లోతేటి ప్రజలకు మెరుగైన సేవలం దించడానికి, సంస్థ లక్ష్యాలను చేరుకోవడా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సోమిరెడ్డి చొరవతో తప్పిన ముప్పు

### నక్కలకాలువలో పెరిగిన ప్రవాహాన్ని అదుపుచేసిన అధికారులు



వెంకటాచలం మండలంలోని అట్రంవారికండ్రిగ వద్ద నక్కలకాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క రైతులకు తీవ్ర ఆందోళనను కలిగించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలువలో ప్రవాహం తీవ్రమవ్వగా, గుర్రపుడెక్క నీటి ప్రవాహానికి అడ్డుగా మారి పొలాలకు ముంపు ముప్పు ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన రైతులు తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులను, నాయకులను అప్రమత్తం చేశారు. సోమిరెడ్డి ఆదేశాల మేరకు ప్రొక్లెయిన్ యంత్రంతో అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. చవటపాళెం పీఏసీఎస్ చైర్మన్ రావూరి రాధాకృష్ణమనాయుడు, సర్వేపల్లి రిజర్వాయర్ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరుల సమన్వయంతో గుర్రపుడెక్కను తొలగించి ప్రవాహాన్ని నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు చేపట్టారు. ఈ వేగవంతమైన చర్యలతో పొలాల ముంపు ముప్పు నివారించబడి, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారం కోసం చొరవచూపిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ చర్యలను పర్యవేక్షించిన వారిలో సన్నారెడ్డి బాలకృష్ణ రెడ్డి, పేర్నాటి విజయసేనా రెడ్డి, పాపారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దువ్వురు చంద్ర మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రీల్స్ తయారీదారులకు బహుమతులను పంపిణీ చేసిన మంత్రి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, చారిత్రక ప్రదేశాలపై ఉత్తమ వీడియోలను తీసిన రీల్స్ తయారీదారులకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డితో కలిసి బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బహుమతులను పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా 38 మంది రీల్స్ తయారీదారులు 48 వీడియోలను వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేయగా, అందులో ఐదింటిని ఉత్తమ రీల్స్ గా ఎంపిక చేయడం జరిగింది. అందులో పార్వతీపురంకు చెందిన మర్రి రవికి ప్రథమ బహుమతి కింద రూ.5,000/-లు నగదు బహుమతి, సర్టిఫికేట్, జ్ఞాపికను మంత్రి అందజేశారు. సాలూరు మండలం గదబ బొడ్డవలస నుంచి కోన మహేష్ కు ద్వితీయ బహుమతిగా రూ.3,000/-లు, సీతంపేటకు చెందిన కె.టెండూల్కర్ కు రూ.2,000/-లతో పాటు సర్టిఫికేట్, జ్ఞాపికలను మంత్రి బహూకరించారు. పార్వతీపురం మండలం నర్సిపురం పంచాయతీ వెంకటరాయుడు పేటకు చెందిన మహాతో ఇంద్రాణికి, పార్వతీపురం నుంచి పట్టాభి అనిల్ కుమార్ కు కన్సోలేషన్ బహుమతితో పాటు సర్టిఫికేట్, జ్ఞాపికలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశిత ప్రమాణాలను పక్కగా అమలు చేయాలి

## ప్రజారోగ్యం దృష్ట్యా సమన్వయంతో పని చేయాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
ఆరోగ్య కార్యక్రమాలను పక్కగా అమలు చేస్తూ,ప్రజారోగ్యం దృష్ట్యా సమన్వయంతో పని చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. ఆరోగ్య పర్యవేక్షకులు కు స్థానిక ఎన్జీఓ హోం లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. డిఎంహెచ్ఓ మరియు ప్రోగ్రాం అధికారులు సమావేశంలో పాల్గొని నిర్దేశిత ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ చేశారు. వసతి గృహాలను ప్రతీ రోజూ షెడ్యూల్ ప్రకారం నియమించిన వైద్య సిబ్బంది సందర్శించి విద్యార్ధుల ఆరోగ్య సమాచారం తీసుకోవాలని,ఏ చిన్న అనారోగ్య లక్షణం గుర్తించినా అవసరమైన చికిత్స అందించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.జ్వర నిర్ధారణ పరీక్షలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ నాణ్యతా ప్రమాణాలు అమలు చేస్తూ రోగులకు సంతృప్తికర వైద్య సేవలందించాలన్నారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమానికి చెందిన రికార్డులు,ఆన్లైన్ నివేదికలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో ఆరోగ్య సర్వేలు చేపట్టి సకాలంలో జ్వరాలు,వ్యాధులను గుర్తించాలనీ,శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మారుమూల,గిరిశిఖర గ్రామ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకావాలన్నారు.పిల్లలకు టీకాలు సకాలంలో పూర్తి చేయన్నారు.టిబి,లెప్రసీ వ్యాధిగ్రస్తులను పర్యవేక్షించాలన్నారు.సీజనల్ వ్యాధులు,కామెర్లుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంపొందించాలని తెలియజేస్తూ అవసరమైన కర పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐఓ వై. విజయ్ మోహన్,డిప్యూటీ డిఎంహెచ్ఓ కెవిఎస్ పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు టి. జగన్ మోహనరావు,పిఎల్.రఘు కుమార్,సూర్య కౌశిక్, డిఎంఓ మణి,డిపిఓ లీలారాణి,డిసిఎం విజయలత తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం పరిష్కర దిశగా చర్యలు : ఎమ్మెల్యే ఉమా



విజయవాడ, ఎల్లో సింగం
ఆటో కార్మికులకే కాకుండా, చిరు వ్యాపారులకుఈ ప్రభుత్వం అండగా నిలుస్తోందని సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం సెంట్రల్ నియోజకవర్గం లోని 36వ డివిజన్ గాంధీనగర్ లో టి ఎన్ టి యూ సి సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న ఆధ్వర్యంలో నూతన ఆటో స్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులుబొండాఉమామహేశ్వరరావు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం, ఆటో కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టారని, ఆటో సోదరులకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించి, వారికి అండగా ఉంటామని ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోంది అని, గతంలో ఇరవై వేల రూపాయలుగా ఉన్న గ్రీన్ టాక్స్ ను తగ్గించాలని మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించి దానిని 3 వేల రూపాయలకు తగ్గించే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందన్నారు.ఇది ఆటో కార్మికులకు ఒక పెద్ద ఊరట గా జీవో నంబర్ 21 ను కూడా రద్దు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది అని, దీనిపై న్యాయనిపుణులు పర్యవేక్షిస్తున్నారు, త్వరలో దీనిపై కూడా ఒక నిర్ణయం తీసుకుంటారు అని, ఆటో కార్మికులపై ఉన్నటువంటి ఫైన్ లు కూడా రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి, దానిని కూడా త్వరలో రద్దు చేస్తాం అని, ఆటోల మీద ఉన్నటువంటి ప్రతి ఫైన్ ను కూడా రద్దు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అంతే కాకుండా, ఆటో డ్రైవర్ల సేవలో పేరుతో రాష్ట్రంలో మూడు లక్షల మంది డ్రైవర్లకు 15వేలురూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది,ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించడం వల్ల కొన్ని ఇబ్బందులు మా ఆటో సోదరులకు ఎదురయినందున వాటిని పర్యవేక్షించడానికి, అధిగమించడానికి ఎన్ని చర్యలు చేపట్టాలో అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతోందన్నారు.టి ఎన్ టి యూ సి సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న మీడియా తో మాట్లాడుతూ మా ఆటోఅన్నల కష్టాలు,మా ఆర్ధిక పరిస్థితులు తెలుసుకొని ఆటో డ్రైవర్ల సేవలో పథకం తీసుకువచ్చి మమ్మల్ని అదుకుంటున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మొప్ప వెంకటేశ్వరరావు, ఆటో స్టాండ్ అధ్యక్షులు రోశయ్య, ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఆటో యూనియన్ నాయకులు బాలాజీ, పత్తి అజయ్, మల్లికార్జున్, భాష, పవన్, శివారెడ్డి, గోలి సురేష్, అజీజ్, వెంకట్రావు, రమణ, సుబ్బు, వెంకటరమణ, శ్రీను, స్రవంత్, నాయుడు, కె సుబ్రహ్మణ్యం, నీలం మధు, ముని అప్పలస్వామి, బిజెపి ఆర్ముఖం, డివిజన్ పార్టీ అధ్యక్షులు మద్దినేని సుబ్రహ్మణ్యం, ఇంచార్జ్ ఇమ్మిడి రాము తదితరులు పాల్గొన్నారు.

# తునిలో మైనర్ బాలికపై అత్యాచారయత్న ఘటనపై "మహిళా కమిషన్" సీరియస్



అమరావతి, ఎల్లో సింగం
కాకినాడ జిల్లా తునిలో మైనర్ గురుకుల విద్యార్థినిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బంధువునంటూ విద్యార్థినిని పాఠశాల నుంచి తోటల్లోకి తీసుకెళ్ళి వేధించిన కీచకుడి ఉదంతం బుధవారం సోషల్ మీడియాలో దుమారం రేగింది. దీనిపై తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. ఆ కీచకుడి భరతం పట్టాలని కోరారు. ఈ ఉదంతంపై కమిషన్ సుమోటోగా కేసును స్వీకరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ బాలికలపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడిన ఏ స్థాయి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించాల్సిందేనని చెప్పారు. బాధిత బాలికకు తక్షణ రక్షణ, వైద్య సహాయం, చట్టపరమైన మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై పూర్తి నివేదికను 48 గంటల్లోగా కమిషన్‌కు సమర్పించాలంటూ జిల్లా పోలీసు శాఖకు నోటీసు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గురుకుల పాఠశాలల్లో భద్రతా చర్యలను కఠినతరం చేయాలని రాష్ట్ర విద్యాశాఖకు లేఖల ద్వారా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు విరుద్ధమైన ఏ చర్యలైనా కమిషన్ సహించదని, నిందితులకు కఠినమైన శిక్ష విధించేలా న్యాయ ప్రక్రియను పర్యవేక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# తాడికొండ శివారు కాలనీ శుభ్రపడింది



గుంటూరు, ఎల్లో సింగం
తాడికొండ గ్రామపంచాయతీ పరిధిలో శివారు కాలనీలో గురువారం శుభ్రం చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం కొన్ని దిన పత్రికలలో "చెత్త చెత్తగా", "నిర్వహణ మరచి .. అవస్థలు తెచ్చి" శీర్షికన ప్రచురితమైన వార్తా కథనాలకు ఆయన స్పందిస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శికి తక్షణం ఆదేశాలు జారీ చేశామని, ఆ మేరకు వెంటనే చర్యలు చేపట్టి తాడికొండ గ్రామపంచాయతీ శివారు కాలనీలలో శుభ్రపరచడం జరిగిందన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనం మరమ్మతులకు గురి కావడంతో రోజు వారి చెత్త సేకరణలో కొంత జాప్యం జరుగుతోందని, వాటిని త్వరలో మరమ్మతులు పూర్తి చేసి రోజువారి చెత్త సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ చెత్త సేకరణ చేస్తున్నారని, విద్యుత్ దీపాలు సక్రమంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# వసతి గృహాలలో పిల్లల సంరక్షణపై జిల్లా కలెక్టర్ హెచ్చరిక

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం
జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా వసతి గృహాలలో ఉండే పిల్లల విషయంలో అన్ని వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదు అని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహాల నుండి పిల్లలను పంపేముందు, పిల్లల సంరక్షణలో భద్రతను గరిష్టంగా నిబంధిస్తూ, బంధువుల వివరాలు, తగిన ఆధారాలు ముందుగా నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారితో పంపవలసినది అని స్పష్టం చేశారు. ఇటీవల నగరంలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో, హాస్టల్ వార్డెన్‌కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అని ఆదేశించారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యే విధంగా, పిల్లల భద్రతను మరింత బలపరచడం అని తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in